www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 6, సెప్టెంబర్ 2024 పేజీలు : 4

## పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి

# సేవలు అమూల్యం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పేషెంట్‌లు క్రిటికల్ పరిస్థితిలో ఉన్నప్పటికీ ధైర్య సాహసాలతో ఆపరేషన్లు చేస్తున్న సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** పెద్దపల్లి లోని మాతా శిశు ఆసుపత్రి సేవలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .గురువారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో ఇటీవల సిజేరియన్ ఆపరేషన్లు సక్రమంగా జరిపి తల్లి బిడ్డ ప్రాణాలు రక్షించడంలో డాక్టర్ల పాత్ర చాలా అమూల్యమైనదని అన్నారు. దొంగతుర్తి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన లిమౌనిక భర్త సంపత్ కుమార్‌లి ఆగస్టు 24వ తేదీన పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో రక్తకణాలు 70 వేల తో అడ్మిట్ అవగా పేషెంట్ కు కావలసిన అన్ని జాగ్రత్తలు ప్లేట్లెట్స్ మరియు ప్లాస్మా ట్రాన్స్ ఫ్యూజ్ చేసి 25 వ తేదీన ఆపరేషన్ చేయడం జరిగిందని ఈ ఆపరేషన్ లో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. అలాగే పెద్దపల్లి కి చెందిన లిసయ్యద్ చాందిని భర్త యాకోబుద్దిన్‌లి క్లిష్ట పరిస్థితులలో ఆపరేషన్ చేసినప్పుడు తీవ్ర రక్తస్రావం జరిగిందని దీంతో వెంటనే డాక్టర్ల బృందం అప్రమత్తమై మూడు యూనిట్ల బ్లడ్ పేషెంట్ కు అందించారని మరియు పేషెంట్ తెల్ల రక్త కణాలు 30 వేల స్థాయికి చేరి ప్రమాదకరంగా ఉన్నప్పుడు మాతా శిశు వైద్యులు అందరూ ఒక టీం గా ఏర్పడి పేషంట్ కి సెప్సిస్ తగ్గించడం జరిగిందని దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. మరియు లిమేడే స్వాతిలి గ్రామం గంగారం హైబీపీతో ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా 9 నెలల కాన్పుతో ఈ పేషెంట్ కి హై రిస్క్ ఉన్నందున తగిన చికిత్స చేసి ఆపరేషన్ చేశారని స్వాతికి 4.6 కేజీల బిడ్డ జన్మించడం విశేషమని ఈ మూడు ఆపరేషన్లు విజయవంతంగా జరిగించిన మాతా శిశు ఆసుపత్రి డాక్టర్లను, డి. సి.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్ ను కోయ శ్రీహర్ష అభినందించారు.



2లో..

వరద బాధితుల సహాయార్థం

## రూ.2 లక్షల చెక్కు అందజేత

జయవిలాసిని రియల్ ఎస్టేట్ బాధ్యులు కుంచపు రాంబాబు రూ. 2లక్షల చెక్కును వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా ఎక్సైజ్ ఉద్యోగులు రూ. 25వేలను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో పాటు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తదితరులు ఉన్నారు.

■ ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం

వరద బాధితులకు రగ్గులు పంపిణీ చేసిన శ్రీ శ్రీ శ్రీ చిత్రిదండి చినజీయర్ స్వామి..



# విపత్తు రావడం చాలా బాధాకరం

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరం లో భారీ విధ్వంసం జరిగిందని విషయాన్ని తెలుసుకుని వరద బాధితులను పలకరించి మానసిక మనో ధైర్యాన్ని నింపారు . ఖమ్మం కు ఇంతటి విపత్తు రావడం చాలా బాధాకరమని లోతట్టు ప్రాంతాలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు . వరద బాధితులకు రగ్గులు , వాటర్ ప్యాకెట్స్ , బిస్కెట్ , ఫ్రూట్స్ లను సుమారుగా 500 నుంచి 600 మందికి పంపిణీ చేశారు . విజయవాడలో కూడ వరద బాధితులకు ఆహార పదార్థాలు , రగ్గులు అందించారు . ఈ కార్యక్రమంలో వికాస్ తరంగణి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు , వెంపటి లక్ష్మీనారాయణ , పారేపల్లి లక్ష్మీనారాయణ , శాంతి , ఉష , పద్మావతి , పోట్ల మాధవరావు , శేఖర్ , కొత్తగూడెం వికాస్ తరంగిణి సభ్యులు , రమాదేవి , మధు స్వామి మరియు సింగరేణి వారు కూడా పాల్గొన్నారని తెలిపారు .

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్షరంన్యూస్:** గణేష్ ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో ప్రశాంతంగా జరు పుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు సూచించారు గురువారం స్థానిక ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో వినాయక మండ లాల నిర్వాహకులు ముస్లిం మత పెద్దలతో పీస్ మీటింగ్ నిర్వహించారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వినాయక చవి తి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసే మండపాలకు నిర్వాహకులు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు డీజేలకు అనుమతిలేదని ఎవరైనా నిబంధ నలు అతిక్రమిస్తే చర్యలుతప్పవనిఅన్నారు రాత్రి సమయంలో మండపాల వద్ద కచ్చి తంగా ఇద్దరు కాపలా ఉండాలని మండపా ల నిర్వాహకులకు సూచించారు. అనంతరం సిఐ రవీందర్ నాయక్ మిగతా2 లో..

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**- ఆర్డిఓ దామోదర్ రావు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ :** గోదావరి వరదలు పెరుగుతున్నందున భక్తులు అతి ఉత్సాహానికి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలుపై తీసుకోవలసిన కార్యాచరణ పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవలసిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్ ,ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులతో సంప్రదించి వారికి సహకరించి భక్తులకు గాని వినాయక మండలి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు కానీ ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలోని మండల స్థాయిలో గణేశ్ ఉత్సవాల నిర్వహణపై పోలీసు, రెవెన్యూ ఇతర శాఖల అధికారులుతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు, మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని, విద్యుత్ తీగల తగలకుండా ఎత్తు తక్కువగా ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్నందున మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన మేరకు గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధమైనందున నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే వాహనాలకు రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి నుండి ధృవీకరణ తప్పకుండా తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, ఈ విషయాన్ని అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాలు జోలికి వెళ్లవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉండే విధంగా చూడాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామివారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించోద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, వ్యర్థాలు వేసేందుకు డస్ట్బిన్స్ ఏర్పాటు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలని, రసాయనాలు, లాసరా వాటితో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని ,కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ హరిలాల్, దేవస్థానం ఈ ఈ రవీందర్, ఐ టి సి చంగల్ రావు, తాసిల్దారులు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 28 మంది అధ్యాపక, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన భద్రాచలం రివర్సైడ్ రోటరీ క్లబ్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5 /అక్షరం న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్సైడ్ అధ్యక్షుడు డా.మడిపెద్ది రమేష్ బాబు ఆధ్వర్యంలో 28 మంది అధ్యాపకులకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నర్ రొటేరియన్ డా.బురీసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి మన భారతదేశ తొలి ఉప రాష్ట్రపతిగా, దేశానికి రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని, ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని భారతదేశం మొత్తం ఘనంగా జరుపుకుంటూ, విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న అవిశ్రాంత ఉపాధ్యాయులను గుర్తించి, వారిని అభినందిస్తూ, విద్యార్థుల ప్రకాశవంతమైన భవిష్యత్తుకోసం తమ విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతూ, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ నిరంతరం మార్గనిర్దేశం చేసే అధ్యాపకులను సన్మానించడానికి ఉపాధ్యాయుల దినోత్సవం ఒక సదవకాశం అని, ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి కొనియాడారు. గౌరవ అతిథి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జాన్ మిల్టన్ ప్రసంగిస్తూ, స్వచ్ఛంద సంస్థలు అధ్యాపకులను సన్మానించడం వల్ల వారు స్ఫూర్తి పొంది, మరింత అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దగలుగుతారని పేర్కొంటూ, అధ్యాపకులను సన్మానించిన రోటరీక్లబ్ నాయకులను అభినందించారు. సన్మానం పొందిన వారిలో తిప్పన సిద్ధులు , డాక్టర్ కె. జాన్ మిల్టన్, కె. హావిలా, డాక్టర్ కపిల భారతి ,యన్. హిమజ, డాక్టర్ యన్. నాగ సమీరా ,డాక్టర్ వి. రాగ సుమ డాక్టర్ ఎ. శ్రీను, డాక్టర్ యం. కిరణ్ కుమార్, బి. సుధాకర్ రావు, డాక్టర్ పి. సతీష్ కుమార్ , యం. చంద్రయ్య, యం. భీమయ్య, పి. నాగేశ్వరరావు పి. రత్న రావు, పి. వీరభద్రం లతో మరో 17 గురు అధ్యాపకులు ఉన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం సభ్యులు, ప్రోగ్రాం చైర్మన్ రొ.బాచినేని రామకృష్ణ, కార్యదర్శి రొ.గంజి సంపత్, కోశాధికారి రొ.ధనకొండ రాఘవయ్య, క్లబ్ సభ్యులు పట్టణ ప్రముఖులు రొ.బొలిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు



**ములుగు/నూగూరు వెంకటాపురం/సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్:** మన్యంలోని ఎదిర గ్రామం వద్ద వెంకటాపురం వృత్తలాధికారి బండారి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.వెంకటాపురం నుండి-భద్రాచలం వెళ్లి,వచ్చే వాహనాలను నిలిపి క్షుణ్ణంగా సోదాలుచేశారు.సీఐ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీ కరణ పత్రాలు,ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు.అపరిచితులు,అనుమా నాస్పద వ్యక్తుల వివరాలను అడిగి తెలుసు కున్నారు.చట్ట వ్యతిరేక,సంఘ వ్యతిరేక కార్యక్ర మాలకు పాల్పడే వ్యక్తులకు సహకరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలి పారు.శాంతి భద్రతలకు విఘాతం విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలు రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదా రులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు,పోలీస్ సిబ్బంది,సిఆర్పి ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు విలువ చేసే చీరలు, లుంగీలు, టవల్స్ పంపిణీ చేసిన కొల్లి వాణి, నామా పద్మ...



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్):** సిపిఎం పార్టీ ఖమ్మం అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో ఆగ్రహం కాలనీలో నగర ప్రముఖులు కొల్లి వాణి, నామా పద్మ సౌజన్యంతో లక్ష రూపాయలు విలువ చేసే చీరలు, లుంగీలు, టవల్స్ , వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బాధితులను ఆనుకుని ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలు ఫలితంగా ఖమ్మం నగరంలో 10 వేల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. టివి లు, ఫ్రిజ్ లు, వంట సామాగ్రి తదితర ఫర్నిచర్ వరద తో నాశనం అయ్యాయి అని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా మంత్రులు కేవలం మాటలకే పరిమితం కాకుండా వెంటనే ప్రతి కుటుంబానికి నగదు, వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ కె మీరా సాహిబ్, ఎం ఏ జబ్బర్, ఏఎస్ కూమార్, బి పద్మా, ఎం పుష్పవతి, నజీం ఉద్దీన్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ గణేష్ మండపాలను ఎవరికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నా రు వేడుకలసమయంలో అన్నీ మార్గదర్శకాలను పాటిస్తూ సామరస్యాన్ని కొనసాగిం చాలని సూచించారు పట్టణ ఎస్ఐ బొజ్జ మహేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుడా ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరు పుకొని పోలీసులకు సహకరించాలని గణే ష్ నిమజ్జనంను కూడా ప్రశాంతమైన వాతా వరణములో జరుపుకోవాలని సూచించా రు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేందర్ కుమార్ విద్యుత్ ఫోర్ మెన్ గంగాధర్ ము న్సిపల్ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల యువజన సంఘాల ప్రతిని ధులు మండపాల నిర్వాహకులు తదితరు లు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్యనారాయణ రాజు ఎంపిక...



**మెదక్, బ్యూరో,హత్నూర, సెప్టెంబర్, 05( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పుష్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు అందులో హత్నూర మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు ఎంపికయ్యారు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈ అవార్డు సంతోషకరం మరియు నా యొక్క బాధ్యతను మరింత పెంచింది గ్రామీణ ప్రాంత విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు అని వారిలో ఎన్నో నైపుణ్యాలు ఉంటాయి వాటిని గుర్తించి ఆ దిశలో ప్రోత్సహిస్తే విద్యార్థులను వజ్రాలుగా తీర్చి దిద్దోచ్చు నాకున్న అనుభవంతో విద్యార్థులను చదువుతోపాటు మంచి కళాకారులుగా తీర్చిదిద్దాలని నా కోరిక ఉంది అని ఒక ప్రకటనలో తెలిపారు.

## వరద భాదితుల సహాయార్థం కాంగ్రెస్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 05:** వరద భాదితుల సహాయార్థం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వివిధ వ్యాపార వాణిజ్య కేంద్రాలు, కూరగాయల షాపులు, చిరు వ్యాపారులు తదితరుల నుండి గురువారం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ మాట్లాడుతూ వరద భాదితుల కోసం సేకరించిన విరాళాల రూపేణ వసూలైన డబ్బులను కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పేర్ని ఉషరవి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కడారి రవి, తోటకూరి రమేష్, రాజ్కుమార్, గొల్లూరి పృథ్వీ, రంగు రాజు, కొంరెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఎస్ ఆర్ కే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, బోధించడం ఎంత కష్టమో తెలుసుకున్నామని అన్నారు. మా కొరకు మా గురువులు పడుతున్న కష్టాన్ని స్వయంగా అనుభవించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం అభిలాష్, కవిత, ఉమామహేశ్వరి, శృతి, అమూల్య, ఆస్మా, భీమేశ్వరి, జి. అశ్విని, ఎం. అశ్విని, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలి

**- అత్తవాళ్లే పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ డీజీపీని కలిశారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వరావుపేట /అక్షరం న్యూస్/ 5 సెప్టెంబర్:** శ్రీరాముల శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని కేంద్ర మంత్రి శ్రీ రాందాస్ ఆతవాలే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్తవాళ్లే పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ డిజిపి గారిని విజ్ఞప్తి చేయడం జరిగింది. అశ్వరావుపేట మాజీ ఎస్సై శ్రీరాముల శ్రీను పై అధికారుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఆత్మహత్యకు కారకులైన సిఐ జితేందర్ రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను ఇంతవరకు అరెస్టు చేయలేదని వెంటనే వారిని అరెస్టు చేయాలని ప్రభుత్వపరంగా శ్రీరాముల శ్రీను ఎస్సై కుటుంబానికి రావలసిన సహాయ సహకారాలు వెంటనే అందించాలని ఐదు కోట్ల నష్టపరిహారం అందించాలని 10 ఎకరాల భూమి ఇవ్వాలని సొంత ఇల్లు కూడా ప్రభుత్వం అందజేయాలని శ్రీరాముల శ్రీను భార్యకి గ్రూప్ వన్ ఉద్యోగం కల్పించాలని కేంద్రమంత్రి రాందాస్ అత్తవాళ్లే పార్టీ ఆర్.పి.ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ డిజిపి ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది నిందితులు మీ డిపార్ట్మెంటు వారైనా ఎంతటి పెద్దవారైనా వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని అప్పుడే పేద ప్రజలకు పోలీసుల పట్ల నిజమైన నమ్మకం విశ్వాసం కలుగుతాయని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ డిజిపి నీ విజ్ఞప్తి చేయడం జరిగింది డిజిపి కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శంకరమ్మ శ్రీరాముల శ్రీను భార్య కృష్ణవేణి ప్రముఖ న్యాయవాది రాజు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ ఏనుకూరులో ఉపాధ్యాయ దినోత్సవం




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్):** సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని ఈరోజు సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికి సర్వేపల్లి రాధాకృష్ణ తెచ్చిన గుర్తింపుకు గౌరవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న రాధాకృష్ణ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉంటుందని చాటి చెప్పిన ఆచార్యుడు సర్వేపల్లి రాధాకృష్ణ అని అన్నారు. భావి భారతావనికి ఉపాధ్యాయుల రూపకర్తలని, వివిధ రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లే నాయకులను తయారు చేస్తారని, జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, పుల్లయ్య, శంకర్రావు, చంద్ర ప్రకాష్, వర్జినియా, రాంబాబు, నరసింహారావు, సులోచన, హతి రామ్, వీరయ్య, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్):**

ఇటీవల అనారోగ్యం తో మరణించిన మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఇమ్మడి గోవిందం మాతృమూర్తి ఇమ్మడి సాయమ్మ మరియు కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తమ్మినేని సీతయ్య కుమార్తె తమ్మినేని భవ్య శ్రీ మరణించారు. గురువారం జరిగిన దశదిన కర్మ కార్యక్ర మాలలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల రామారావు ఇమ్మడి గోవిందు, బానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు,శీలం పుల్లయ్య, తమ్మినేని సీతయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఇంజ%శీ% వెంకటేశ్వర్లు, కుర్రి హనుమంతరావు ఇమ్మడి రమేష్, ఇమ్మడి రామనాథం ఎర్రబోయిన బిక్షమయ్య జడ శ్రీను, చింత ఎల్లయ్య వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గోసు బజారయ్య, గ్యాంగ్ నాయక్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సీపీఐ దాతృత్వం..

**- సిపిఐ- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు భోజనాలు వితరణ..**
**- ప్రారంభించిన ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు శింగు నరసింహారావు**
**- ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ**
**- మున్నేరు వరద బాధిత కుటుంబాలకు అండగా సిపిఐ ఏఐఎస్ఎఫ్**





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో వెంకటేశ్వర నగర్ మున్నేరు వాగు పొంగటంతో పలు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారు. ఈ వరదలు విపత్తుపై స్పందించిన సిపిఐ ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితుల ఆధ్వర్యంలో సుమారు 500 మంది మున్నేరు వరద బాధితులకు భోజనాల వితరణ చేశారు. భోజన వితరణ కార్యక్రమాన్ని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు సింగ్ నరసింహారావు ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....

దేశంలో జరిగిన ప్రకృతి- విపత్తు సమయాల్లో సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ బాధితులకు అండగా నిలిచిందన్నారు. పోరాటాలు ఉద్యమాలు తోపాటు సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. మున్నేరు వాగు వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. అకాల వర్షం కారణంగా వరద ముంపకు గురైన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వరద బాధితులకు, సీపీఐ ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ అండగానే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, పగడాల మల్లేష్,మేకల శ్రీనివాసరావు ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ సహాయ కార్యదర్శి శివ. జిల్లా నాయకులు రాకేష్, ప్రతాప్, బాలాజీ, సునీల్, గోపి నరేష్, సాయి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అరిగోస పడుతున్న రైతులు

**- రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.**
**- రైతులను చూస్తే బాధ అనిపిస్తుంది**
**- మాటల ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదు**
**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్):** మానకొండూరు మండల కేంద్రంలో జివి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడారు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మానకొండూర్ నియోజకవర్గంలో తీవ్ర నష్టం జరిగిందని, కల్వర్లులు తెగిపోయి పలు గ్రామాలలో రాకపోకలు బంద్ అయ్యాయని,రోడ్లు అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాయని,తీవ్రమైన పంట నష్టం, జరిగిందని,కొన్ని ఇల్లు కూలిపోయాయని, కరెంటు లేక కొన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇద్దరు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకృతి వైపరీత్యం జరిగినప్పుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి మానకొండూరు నియోజకవర్గంలో తిరుగుతూ రైతులకు, ప్రజలకు ధైర్యం కల్పించకపోగా హైదరాబాద్ సెక్రటేరియల్ వెళ్లి రాజకీయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ సీఐ ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి, కరీంనగర్ సిపి పై ముఖ్యమంత్రి కి కంప్లైంట్ చేయడం సిగ్గు చేయడానికి అన్నారు.గ్రామలలో ఏదైనా పని జరగాలంటే కమిషన్ ఇస్తేనే పనులు జరుగుతాయని, ఎమ్మెల్యే అనుచరులు గ్రామానికి ఒకరు కమిషన్ వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళిత ఎమ్మెల్యే అనుకుంటా దళితుల ఆత్మగౌరాన్ని దెబ్బతీస్తున్నారని ఒక దళితునిగా ఆవేదన చెందుతుందని అన్నారు.మానకొండూరు నియోజకవర్గం లో పంట నష్టం ఎంత జరిగిందని, అధికారులతో కలిసి అంచనా వేసి పంట నష్టం అందించాలని, అలాగే 2 లక్షల రుణమాఫీ కానీ అర్హులైన రైతులకు కచ్చితంగా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని, రైతు బంద్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిన్ను గెలిపించుకున్న ప్రజలకు మంచి చేయడం పైన దృష్టి పెట్టాలి తప్ప, మమ్మల్ని తిట్టడం పైన దృష్టి పెడుతున్నారని, మాకు ఒరిగేది ఏమీలేదని అన్నారు.రానున్న రోజుల్లో మాపార్టీ పిలుపుతో ముందుకు సాగి ప్రజలకు మీరు ఇస్తామన్న ఆరు గ్యారెంటీల పై ఇవ్వకుంటే ప్రజల పక్షాన గలమెత్తుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో ఘనంగా గురుపూజోత్సవం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 05:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలు మండలంలో గురు వారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాల, ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ సభ్యులు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉ పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.ఉపేందర్, జాన్ సుందర్ రావు, భారత రవిందర్, ఉపాధ్యాయులు బాల్నే నాగభూషణం, సంతోష్ రెడ్డి, మాధవి, అన్నపూర్ణ, పుష్ప, సురేష్, కమాలకర్, శ్రీ నివాస్, ప్రవీణ కుమార్, ప్రసన్నరాణి, కళావతి, అరవింద, అశోక్, సీఆర్పీ కనకయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కు మార్, శంకర్ రెడ్డి, కరిమికొండ ప్రదీప్, కోళ్ల రాజుగౌడ్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుతుంబాక బసవ నారాయణ కుటుంబానికి ఎంపీ పరామర్శ



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్): ఖమ్మం అర్బన్:** వీ. వెంకటాయపాలెంకు చెందిన సీనియర్ నాయకులు కుతుంబాక బసవ నారాయణ మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన వైరా గాంధీ నగర్ వాసులు



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు గాంధీ నగర్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సౌజన్యంతో 20 మంది సభ్యులు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం కింద 100 కేజిలు బియ్యం, 22 కేజీల కందిపప్పు, 100 నూనె ప్యాకెట్లు మరియు పెద్ద ఎత్తున బట్టలను పంపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం మా వంతు చేయూతని అందించాలని ఉద్దేశంతో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సహకారంతో వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కు చెందిన నందిగామ సుజాత, నాళ్ళ నాగమల్లేశ్వరి ,నాగు బండి పద్మ, నాళ్ల నాగేశ్వరరావు, అనుమెలు చంద్రం, రాయల ప్రసాదరావు, విష్ణువర్ధన్ రావు, జుజ్జూరు రవి తదితరులు పాల్గొన్నారు.